



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అప్పుడు ఎన్టీఆర్.. ఇప్పుడు కెసిఆర్



epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-06-2025 గురువారం


# ప్రజా తీర్పును అపహాస్యం చేసిన జగన్



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చంద్రబాబు, జగన్ మధ్య తేడా స్పష్టమే. ఒకరు ప్రజాస్వామ్యాన్ని సాధనంగా చూస్తే, మరొకరు స్వార్థం కోసం దుర్వినియోగం చేశారు. చంద్రబాబు ప్రజల తీర్పును గౌరవిస్తారు. ఓడినా శిరసు వంచుతారు. ఇది పెద్ద మనసు గల నాయకుడి లక్షణం. జగన్ ఓటమి తర్వాత ప్రజలపై ఆగ్రహంగా మారారు. ఓటరు హక్కును వినియోగించిన వారినే వెన్నుపోటుదారులుగా చెప్పారు. ఇది ప్రజాస్వామ్యానికి భిన్నం.ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, వాజ్‌పేయిలు ఓడినా ప్రశాంతంగా ఉన్నారు. కానీ జగన్ మాత్రం ప్రతి రోజు ప్రతీకార ధోరణితో ప్రసంగిస్తున్నారు. ఆరోగ్య రంగం వైఫల్యానికి నిదర్శనం ఆయన హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా దెబ్బతింది. రూ.8,400 కోట్లు ఖర్చు చెస్తానన్న వైద్య కళాశాలలపై కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేశారు.ఆరోగ్య నాడు-నేడు కోసం రూ.12,000 కోట్లు ప్రకటించారు. కానీ కేవలం 17 శాతం మాత్రమే వినియోగించారు. ప్రజల డబ్బును గాలికొదిలేశారు.వైద్య పోస్టుల నియామకాలు వైసీపీ నేతల ఇళ్ల నుంచి వచ్చాయి. అనుమతిలేకుండా వందలాది మంది డాక్టర్లు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ వైద్యం మరింత క్షీణించింది. గౌరవంగా నడుస్తున్న కూటమి ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిస్థితిని మార్చేందుకు కృషి చేస్తోంది. చంద్రబాబు దార్శనికతతో ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వానికి ప్రజలు మహానాయకులు. ప్రజలపై నింద వేయడం మాకు వద్దు. ప్రజల కోసమే సేవ చేస్తాం.ప్రజల డబ్బును గాలికొదిలేశారు.వైద్య పోస్టుల నియామకాలు వైసీపీ నేతల ఇళ్ల నుంచి వచ్చాయి. అనుమతిలేకుండా వందలాది మంది డాక్టర్లు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ వైద్యం మరింత క్షీణించింది. గౌరవంగా నడుస్తున్న కూటమి ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిస్థితిని మార్చేందుకు కృషి చేస్తోంది. చంద్రబాబు దార్శనికతతో ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వానికి ప్రజలు మహానాయకులు. ప్రజలపై నింద వేయడం మాకు వద్దు. ప్రజల కోసమే సేవ చేస్తాం. చంద్రబాబు దార్శనికతతో ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వానికి ప్రజలు మహానాయకులు. ప్రజల కోసమే సేవ చేస్తాం.

# ప్రచారం కోసం జీహెచ్ఎంసీ తాపత్రయం




బల్దియా చేసే పనుల కన్నా, చెప్పే మాటలే ఎక్కువ. పనులు చేస్తున్నామనే మాయాభ్రమ ప్రజల్లో కల్పించడానికే ప్రచారాలు పెరిగాయి.పనుల సాధ్యత ఏమిటో తెలుసుకోకుండానే ప్రణాళికలు తయారవుతున్నాయి. వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకోవడమే ఇప్పుడు సమస్య.వర్షాకాలంలో అత్యవసర సేవల కోసం ప్రత్యేక వాహనాలు కావాలన్న నిర్ణయం తీసుకున్నారు. కానీ పాత ట్రాక్టర్లు, టాటా ఏస్ వంటివి సరిపోవని భావించారు.కొత్త వాహనాలపై హైడ్రా లోగో, కాల్‌సెంటర్ నెంబర్లు ఉండాలన్న ఆలోచన వచ్చింది. దీంతో ప్రజలు ఈ సేవలు బిబీలీది చేస్తుందనే భావన కల్గించాలనుకున్నారు. పాతవాహనాలు తక్కువ పనిగానే? ఇంతకుముందు వాడిన వాహనాలు ప్రజలకు మంచి అభిప్రాయం ఇవ్వలేకపోయాయి. వరద నీటి నిర్వహణ పూర్తిగా విఫలమైందని సంబంధిత అధికారి అభిప్రాయపడ్డారు.ప్రతి డివిజన్‌కు ఓ బృందం, అదనంగా ఏఈఈ వెళ్లే వాహనమన్నా చెప్పుకున్నారు. అందులో డ్రైవర్, పరికరాలు, కార్మికులకు చోటుండాలి.టెండర్ల విషయంలో కొందరు అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. ఒకే కంపెనీకి వాహనాల టెండర్ ఇచ్చేందుకు నిబంధనలు మార్చారు. ముందే చిత్తగించుకున్న ఒప్పందాలు ఓ కంపెనీకి తానుగా సమాచారం ఇచ్చి, కాంట్రాక్టు సంస్థలతో ముందుగానే ఒప్పందాలు కుదిర్చుకున్నారు. ఇప్పుడు అదే సమస్య బిబీలీదికి తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి వర్షాలు పడకపోవడం ఊరట. కానీ వచ్చే వర్షాల్లో పరిస్థితి చేదుగా మారే అవకాశం ఉంది.బల్దియా ప్రచారం పెద్దగా ఉంది. కానీ ఆ పనులు అస్తవ్యస్థంగా మారుతున్నాయి. మొత్తంగా ఈ ప్రయోగం ప్రజలపై భారం అవుతోంది.

# ఏపీలో జననాలు తగ్గి, మరణాలు పెరుగుతున్నాయ్



**ఆంధ్రప్రదేశ్‌లో** జననాల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ -2022 నివేదికలో వెల్లడైంది. 2015లో 8.51 లక్షల జననాలు నమోదవగా, 2022 నాటికి ఇవి 7.52 లక్షలకు పడిపోయాయి. ఇది ప్రజల జీవిత విధానంలో మార్పుల్ని సూచిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. ఖర్చులు పెరగడం, జీవన పోరాటం, పిల్లల భవిష్యత్తు పై ఆందోళన, ఆలస్య వివాహాలు, వలసలు తదితర అంశాలే ఈ తగ్గుదలకు కారణమని భావిస్తున్నారు. డబ్బు సంపాదన లో పడి పిల్లలను కనాలనే ఆలోచన లేకపోవడం వీటితోపాటు, ఉద్యోగం, కెరీర్, జీవన శైలిపై దంపతులు ఎక్కువ దృష్టి పెట్టడమే పిల్లలను కనాలనే నిర్ణయాన్ని ఆలస్యం చేయడానికి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో జనాభా వృద్ధి రేటు తగ్గుతోంది. చిన్న కుటుంబ వ్యవస్థలు, దంపతులలో భవిష్యత్తు పై ప్రజల్లో ఆత్మ విశ్వాసం, ఆర్థిక స్థిరత్వం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు నిపుణులు సూచిస్తున్నారు. మరణాల సంఖ్యలో పెరుగుదల మరోవైపు మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశంగా నిలుస్తోంది. 2018లో 3.75 లక్షల మరణాలు నమోదవగా, 2022 నాటికి ఇవి 4.30 లక్షలకు పెరిగాయి. ఇందులో కరోనా మహమ్మారి ప్రధాన కారణంగా చూపిస్తున్నారు. మహమ్మారి వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వాలు మెరుగైన ఆరోగ్య సదుపాయాలను అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జనన-మరణల ఈ గణాంకాలు ప్రజారోగ్యం, సామాజిక స్థితిగతులపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని నిపుణుల అభిప్రాయం.

# పాలనకు ఏడాది.. మార్పు దిశగా అడుగులు



కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా ఏడాది పూర్తయింది. గత ప్రభుత్వ పాలనతో దెబ్బతిన్న వ్యవస్థలను మెరుగుపరి చేందుకు ప్రభుత్వం కృషి చేసింది.ప్రజల బాగుకోసం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు రెండింటినీ సమాంతరంగా నడిపిస్తోంది. హామీలలో 70 ఇప్పటికే నెరవేర్చింది. దీపం2 పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వబడుతున్నాయి. అలాగే ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం మొదలుకానుంది. విదేశీ విద్య పునఃప్రారంభం, మధ్యాహ్న భోజన పథకం, నో బ్యాగ్ డే వంటి వినూత్న కార్యక్రమాలు విద్య రంగాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. రైతుల కోసం గట్టి చర్యలు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీటి సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకున్నారు. పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పునరుత్పత్తి విద్యుత్ ప్రోత్సాహంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతోంది. కోతలు, పవర్ హాలిడేలు గతం కావడమే ఇందుకు నిదర్శనం. రూ.9.4 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రాష్ట్రంలోకి వస్తున్నాయి. 8.5 లక్షల ఉద్యోగాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.అమరావతి నిర్మాణం వేగం పుంజుకుంటోంది అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోంది.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పాటు, డిజిటల్ భూ రికార్డుల పునర్వ్యవస్థీకరణ చేపట్టింది.ఈగల్ టాస్క్‌ఫోర్స్‌తో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ. మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటయ్యాయి.

## ప్రారంభమైన అంగన్వాడి కేంద్రాలు



**హైదరాబాద్:** వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. అమ్మ మాట అంగన్వాడి బాట బ్యానర్లతో ర్యాలీలు నిర్వ హించి అంగన్వాడి కేంద్రాల వద్ద చిన్నారులకు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు స్వాగతం పలికారు. మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభదినం సందర్భంగా ప్రత్యేకంగా ఎగ్బిర్యాని లంచ్లో వడ్డించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా అంగన్వాడి కేంద్రాల్లో వెరైటీ ఫుడ్గా ఎగ్ బిర్యానీ వడ్డించడం గమనార్హం. ప్రతి రోజు ఒకే రకమైన భోజనం కాకుండా చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా ఆహారంలో మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సీతాదయాకర్ రెడ్డి వీలైన చోట్ల చిన్నారులకు వెరైటీ ఫుడ్ అందించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ తరహా పోషకాహారం అందించడం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అడ్మిషన్లు, హాజరు పెరిగే అవకాశం ఉందని అధికా రులు అంచనా వేస్తున్నారు. టేస్ట్, న్యూట్రిషన్ రెండింటినీ సమపాళ్లలో అందిస్తూ అంగన్వాడీలపై పిల్లలు, తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందన్న విశ్వాసంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

# అప్పుడు ఎన్టీఆర్.. ఇప్పుడు కెసిఆర్






**బీఆర్కె భవన్లో విచారణకు వెళ్లింది ఇద్దరే**

హైదరాబాద్: కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను వన్ టు వన్ విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 51 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ నుంచి యశోదా ఆసుపత్రిలో పల్లా రాజేశ్వర్రెడ్డిని పరామర్శించిన అనంతరం ఎర్రవల్లి ఫామ్ హౌస్ కూడా కేసీఆర్ నేరుగా పయనమయ్యారు. కాగా కోర్టు హాల్లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్ ను ప్రశ్నించారు. బీఆర్కే భవన్లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలి చారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాబ్జి పై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు.114 మందిని విచారించిన కమిషన్ ఎన్టీఆర్ మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత బిఆర్కె భవన్లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్ కేసీఆర్తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు. మొత్తానికి రవి చంద్రలకు లోపలికి అనుమతించారు. మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్లు కనిపెస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమి షన్ 115వ వ్యక్తిగా కెసిఆర్ ను ప్రశ్నించింది. ఇప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ కెసిఆర్ను కూడా విచారించడంతో జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. జూలై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో ఇక కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.

## పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం



**విజయవాడ:** ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో మొదటిసారిగా 2025 26 విద్యా సంవత్సరం నుంచి పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం వడ్డించనున్నారు. ఈ నెల 12న బడుల్లో సన్న బియ్యం అందచేత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. బియ్యాన్ని 25 కేజీల సంచిలో ప్యాకింగ్ చేసి పంపిణీ చేస్తారు. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ వ్యవస్థ ఏర్పాటు బస్తాపై రాజకీయ నేతల చిత్రాలు లేకుండా ఇద్దరు చిన్నారుల ఫొటో, పాఠశాల, దానిపై జాతీయ జెండా ఎగురుతున్నట్లు చిత్రం, ప్రభుత్వ లోగోను ముద్రించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, బడి బయట పిల్లల కోసం నిర్వ హించే వసతి గృహాలకు సకాలంలో బియ్యం సరఫరా చేసే భాధ్యతలను మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి. శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ బియ్యంలో మైక్రో న్యూట్రియంటుల సమృద్ధిగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

# ఎస్‌బీఐ బ్యాంకు మెయిన్స్ రిజల్ట్స్ విడుదల




దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన క్లర్క్ (జూనియర్ అసోసియేట్) ఉద్యోగాల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షల ఫలితాలను తాజాగా అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు ఎస్బీఐ అధికారిక వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల రోల్ నంబర్లతో కూడిన జాబితాను పోస్టు చేసింది. మెయిన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తదుపరి దశ అయిన లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ కు హాజరుకావాల్సి ఉంటుంది.భర్తీ ప్రక్రియ వివరాలు ప్రస్తుతం భర్తీ చేయనున్న మొత్తం ఖాళీల సంఖ్య 13,735గా ఉంది. ఈ పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 17 నుంచి ఈ ఏడాది జనవరి 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రిలిమినరీ పరీక్షలను ఫిబ్రవరి 22 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించగా, వాటి ఫలితాలు మార్చి చివరలో ప్రకటించారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్ పరీక్షకు హాజరయ్యారు. మెయిన్ పరీక్ష వివరాలు ఫిబ్రవరి 22 నుంచి మార్చి 1 వరకు ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా, మార్చి నెలాఖరులో ఫలితాలను ప్రకటించారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి ఏప్రిల్ 10, 12 తేదీల్లో పరీక్షలు నిర్వహించగా, తాజాగా ఫలితాలను వెల్లడించారు.

# సింగరేణి కార్మికులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా



హైదరాబాద్: సింగరేణి కార్మికులకు 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమాను అమలు చేయాలని సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో బుధవారం సింగరేణి సంస్థ ఒప్పందం చేసుకుంది. దీన్ని పురస్కరించుకుని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ వెల్లడించారు. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమల వుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా అమలు చేయనుం దని వివరించారు. ఇదే బ్యాంకు ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం సింగరేణి ఉద్యోగులకు వెంటనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, ఇడి ఎస్.డి.ఎం. సుభాని, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ తదితర అధికారులు. డి ఎస్.డి.ఎం. సుభాని, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 న సినీ పెద్దలతో చంద్రబాబు భేటీ



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినిమా పరిశ్రమతో ప్రభుత్వ సంబంధాలు గత కొంత కాలంగా కొంత గందరగోళ పరిస్థితిలో ఉన్నాయి. పలు సమస్యలు, పాలసీ స్పష్టతల లోపం, టికెట్ ధరలు, పన్నుల వ్యత్యాసాలు వంటి అనేక అంశాలు వివాదాస్పదంగా మారాయి. అయితే ఈ సమస్యలకు త్వరలో ఒక నిర్ణయాత్మక పరిష్కారం దొరికే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీకి రంగం సిద్ధమవుతోంది.పవన్ కల్యాణ్ అసంతృప్తి నేపథ్యంగా సమావేశానికి ముహూర్తం కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఇప్పటి వరకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులతో అధికారికంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖాముఖి చర్చ జరగలేదన్న అసంతృప్తి కొంతకాలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నటుడు, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇంత కాలమైనా ముఖ్య మంత్రితో అధికారిక సమావేశం జరగకపోవడంపై ఆయన గట్టిగానే తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. 15వ తేదీన కీలక భేటీ ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్ర బాబును కలిసేందుకు అప్పాయింట్మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఈ మేరకు అప్పాయింట్ మెంట్ ఖరారైనట్లు సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్ర బాబుకు వివరించనున్నారు. చర్చించనున్న అంశాలు ఈ సమావేశంలో పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ జరుగనుంది. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక విషయాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఆంధ్రాలో వితంతు పింఛన్లు వాయిదా..ఎందుకంటే?



ఆంధ్రప్రదేశ్‌లో స్పౌజ్ పింఛన్ల పంపిణీని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.ప్రభుత్వం ఇటీవలే కొత్తగా స్పౌజ్ (భర్త మరణించిన తర్వాత భార్యకు ఇవ్వబడే) పింఛన్లను మంజూరు చేసింది. నేటితో (జూన్ 12) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా పింఛన్లు పంపిణీ చేయాలని భావించారు. కానీ ఇవాళ సుపరిపాలన స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కారణంగానే స్పౌజ్ పింఛన్‌ల పంపిణీని వాయిదా వేస్తున్నట్లు సెర్ప్ అధికారులు తెలిపారు.కొత్త విధానాన్ని తదుపరి స్పౌజ్ కేటగిరి పింఛన్ పంపిణీ తేదీని త్వరలోనే చెబుతామన్నారు. మరి ఈ పింఛన్ పంపిణీ ఈ నెలలోనే ఉంటుందా వచ్చే నెల ఒకటో తేదీన ఇస్తారా అన్నది చూడాలి. భర్త చనిపోతే, భార్యకు వెంటనే పింఛను వచ్చేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానానికి స్పౌజ్ కేటగిరీగా నిర్ణయించారు. ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున పింఛను అందిస్తారు. భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛను ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఇస్తే చాలు, వెంటనే స్పౌజ్ కేటగిరీలో పింఛను మంజూరు చేస్తారు.పింఛను ఇవ్వాలని 2023 డిసెంబరు నుంచి ఈ స్పౌజ్ కేటగిరీ కింద 71,340 మంది అర్హులు ఉన్నారని గుర్తించారు. వీరికి నెలకు రూ.4 వేల చొప్పున పింఛను ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం రూ.29.60 కోట్లు విడుదల చేసింది. స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛను డబ్బులు ఇవ్వాలని భావించారు. కానీ ఆ నిర్ణయాన్ని వాయిదా వేశారు.దరఖాస్తుల నమోదు సామాజిక భద్రత పింఛనుదారుల భార్యలకు స్పౌజ్ పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టింది. 2023 డిసెంబరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య మరణించిన పింఛనుదారుల భార్యలకు ఈ పింఛన్లు ఇస్తున్నారు. దరఖాస్తుల నమోదు కోసం ఏప్రిల్‌లో ప్రత్యేక పోర్టల్ ప్రారంభించారు. 2024 నవంబరు నుంచి మరణించిన పింఛనుదారుల భార్యలు కూడా స్పౌజ్ పింఛన్ల కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. తిరస్కరణ ప్రభుత్వం ఈ దరఖాస్తులను పరిశీలించి పింఛన్లకు ఆమోదం తెలిపింది. కొందరు లబ్ధిదారుల భార్యలు వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడం వల్ల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మరికొందరు ఇప్పటికే పింఛను పొందుతున్నారు. ఇంకొందరు భర్త మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకురాలేదు. హౌస్ మ్యాపింగ్‌లో భార్య, భర్త వేర్వేరు కుటుంబాలుగా చూపడం కూడా తిరస్కరణకు కారణమైంది. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు ఉండటం, లింగనిర్ధారణలో తప్పులు వంటి కారణాల వల్ల కూడా కొన్ని స్పౌజ్ పింఛన్ దరఖాస్తులు తిరస్కరించారు.

# పరవాడ ఫార్మాసిటీ కంపెనీలో గ్యాస్ లీక్



ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతమైన పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో మరోసారి విషాదం చోటుచేసుకుంది.ఎస్ఎస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గ్యాస్ లీక్ కావడంతో ఇద్దరు చనిపోగా ఒకరు అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అతడ్ని ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉంది. చనిపోయిన వారిని పరిమి చంద్రశేఖర్ (సేఫ్టీ మేనేజర్ – తెలంగాణ), సరగడం కుమార్ (సేఫ్టీ ఆఫీసర్ – మునగపాక, అనకాపల్లి)గా గుర్తించారు. బైడూ బైసాల్ (ఒడిశా) అనే కార్మికుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరవాడ ఫార్మాసిటీ లోని ఎస్ఎస్ (సాయి శ్రేయస్) ఫార్మా కంపెనీలో బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. అస్వస్థత కంపెనీలో ఉన్న రసాయన వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్ దగ్గర లెవల్స్ చెక్ చేయడానికి ముగ్గురు ఉద్యోగులు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ విడుదలైన రసాయన విషవాయువులను పీల్చడంతో ముగ్గురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోగా, ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. ఈ ఘటన గురించి సమాచారం రాగానే పరవాడ సీఐ, పోలీస్ సిబ్బంది ప్రమాద స్థలానికి వెళ్లారు. చనిపోయిన ఇద్దరు మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆధార్ ఉంటేనే తత్కాల్

జూలై 1 నుంచి అమలు– 15 నుంచి ఓటీపీ నిబంధన న్యూఢిల్లీ: తత్కాల్ టికెట్ల బుకింగ్ లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రైల్వే శాఖ పలు కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువస్తోంది. ఇకపై ఆధార్ లింకైన యూజర్లు మాత్రమే ఐఆర్‌సీటీసీ వెబ్సైట్, మొబైల్ యాప్ లో తత్కాల్ బుకింగులు చేసుకోగలరు. ఇది జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుంది. జూలై 15 నుంచి యూజర్లు తమ మొబైల్ నంబరక్కు వచ్చే ఓటీపీని సైతం ఎంటర్ చేయడాన్ని కూడా తప్పనిసరి చేయనున్నారు. ఈ నిబంధన కౌంటర్లలో తత్కాల్ టికెట్లు కొనుగోలు చేసే ప్రయాణికులు, ఏజెంట్లకు కూడా వర్తిస్తుందని రైల్వే శాఖ వివరించింది. బుధవారం జారీ చేసిన సర్క్యులర్లో ఈ మేరకు స్పష్టం చేసింది. తత్కాల్ టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టి వాటిని అందరికీ అందుబాటులో ఉంచే లక్ష్యంతోనే కొత్త నిబంధనలు తెస్తున్నట్టు పేర్కొంది.

## బీజేపీ తోనే నా అనుబంధం:రాజాసింగ్



తెలంగాణ రాజకీయాల్లో ప్రముఖ నాయకుడు, గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. బీజేపీని వీడే ప్రసక్తే లేదని, తన చివరి రాజకీయ పార్టీ ఇదేనని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని మీడియా చానళ్లలో తనపై వస్తున్న వదంతులను ఖండిస్తూ రాజాసింగ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో నిరూపితమైన నిబద్ధత కొంతకాలంగా తనపై అనేక ఊహాగానాలు, వదంతులు ప్రచారం అవుతున్నాయని రాజాసింగ్ అన్నారు. గతంలో తనను పార్టీ నుంచి 14 నెలల పాటు సస్పెండ్ చేసినప్పటికీ, తాను పార్టీ మారే ఆలోచన చేయలేదని గుర్తు చేశారు. అప్పుడే నేను వేరే పార్టీలోకి వెళ్లలేదు, ఇప్పుడు కూడా బీజేపీని వీడి వెళ్లను" అని ఆయన తేల్చిచెప్పారు. మోదీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ ప్రభావం ప్రస్తుతం తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల వల్లే బీజేపీలో కొనసాగుతున్నానని, లేకపోతే ఎప్పుడో పార్టీని వీడిపోయేవాడినని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. టీడీపీ నుంచి ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం తన రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచి మొదలైందని గుర్తు చేసిన రాజాసింగ్, మొదటి పార్టీ టీడీపీ అని, చివరి పార్టీ భారతీయ బీజేపీ అని అన్నారు. ఒకవేళ పార్టీని వీడాల్సి వస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటాను తప్ప, మరో పార్టీలో చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీలో తనను ఇబ్బంది పెడుతున్న వారిని కూడా వదిలిపెట్టబోనని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా పార్టీ అంతర్గత వ్యవహారాలను అధిష్టానం ముందే పరిష్కరించాలంటూ సూచించారు.

# కేంద్ర నిధులపై తెలంగాణ ప్రభుత్వం అసత్య ప్రచారం:ఈటల



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న సుపరిపాలన దేశ ప్రజలందరికీ గర్వకారణంగా మారిందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శామీర్‌పేట్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన దేశ అభివృద్ధిపై వివరంగా మాట్లాడారు.2014కు ముందు దయనీయ స్థితిలో ఆర్థిక వ్యవస్థ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చే సమయానికి దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో ఉందని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్మి అధికారం అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను అద్భుతంగా నిలబెట్టి, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమతో ప్రపంచ దేశాలతో భారత్‌కు స్నేహపూర్వక సంబంధాలు మెరుగయ్యాయి" అని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ శక్తిమంతమైన ప్రతీకారం దేశ భద్రతను కాపాడడంలో మోదీ ప్రభుత్వం చూపిన ప్రతిభను ఈటల ప్రత్యేకంగా ప్రస్తావించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత మహిళల బొట్టు తుడిచి, భర్తలను వారి కళ్ల ముందే చంపిన దుశ్చర్యకు మోదీ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా ప్రతీకారం తీర్చుకుందని ఆయన గుర్తుచేశారు. ప్రజా సంక్షేమ పథకాలలో మోదీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఈటల వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం సహకరించడం లేదని అబద్ధపు ప్రచారం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఈటల రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే విజయరామారావు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ముందుంటుందని, అయితే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రచారంలో కొంత వెనుకబడి ఉందని అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ హయాంలో మంత్రులు కుంభకోణాలు, దోపిడీలకు పాల్పడి ఇప్పటికీ జైలు జీవితం గడుపుతున్నారు. ఇప్పుడు కేంద్రం ఇచ్చే సహకారాన్ని కూడా రాష్ట్రం అంగీకరించకపోవడం బాధాకరం అన్నారు. బీజేపీ ప్రభుత్వం – అవినీతి లేని పాలన బీజేపీ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తోంది" అని ఆయన అన్నారు. మోదీ అధికారంలోకి రాకముందు దేశంలో నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఉండేవని, మహిళా రిజర్వేషన్లు, మహిళా బిల్లు ద్వారా ప్రధాని మోదీ దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేశారని కొనియాడారు. గ్రామీణ అభివృద్ధిలో మోదీ హస్తం దేశంలోని మారుమూల గ్రామాలకు సైతం మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మోదీకే చెందుతుందని విజయరామారావు పేర్కొన్నారు. . విద్యుతీకరణ, ఆరోగ్య సేవలు, తాగునీరు, రోడ్డు రవాణా, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి అంశాలలో గణనీయమైన అభివృద్ధి సాధించామని తెలిపారు.

# డిప్యూటీ సీఎంగా పవన్ ఏడాది పూర్తి



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాత్ర రోజు రోజుకీ మరింత బలంగా, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది. డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఓ ఆసక్తికరమైన ప్రత్యేక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసింది. "కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను" అనే వ్యాఖ్యతో ప్రారంభమయ్యే ఈ వీడియో ప్రస్తుతం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.జనసేన పాలనలో సాధించిన విజయాలు ఈ వీడియోలో పవన్ కల్యాణ్ నాయకత్వంలో గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను హైలైట్ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం, 55 గిరిజన గ్రామాలకు 39 కిలోమీటర్ల రోడ్లు వేయడం, కుంకీ ఏనుగులను తీసుకురావడం, ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్స్ అందించడం వంటివి వీడియోలో చూపించారు.రాజకీయ ప్రస్థానంలో గేమ్ ఛేంజర్‌గా పవన్ పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా ప్రచారమవుతున్న ఈ ప్రత్యేక వీడియో, పవన్ ఒక సాధారణ రాజకీయ నేత స్థాయి నుంచి "గేమ్ ఛేంజర్"గా ఎలా ఎదిగారో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. పిఠాపురంలో ఆయన సాధించిన తొలి ఎన్నికల విజయం ఆ ప్రాంతంలో పార్టీకి 100 శాతం స్ట్రైక్ రేట్ అందించిన తీరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను ఆయన తిరగరాసిన విధానం వంటి అంశాలను వీడియోలో ప్రముఖంగా ప్రస్తావింశ్రేణులకు స్ఫూర్తి ప్రజలకు భరోసా ఈ వీడియో ద్వారా జనసేన పార్టీ తన శ్రేణులకు ఒక కొత్త ఉత్సాహాన్ని అందించటమే కాక, రాష్ట్ర ప్రజలకు తమ పాలన లక్ష్యాలను మరోసారి గుర్తు చేసింది. రాష్ట్ర అభివృద్ధికి, పారదర్శక పాలనకు తమ పార్టీ కట్టుబడి ఉందని ప్రజలకు గుర్తు చేయడమే లక్ష్యమని జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి.పవన్ కల్యాణ్ ఇచ్చిన ఎలా నిలబెట్టుకున్నారో వీడియోలోని వ్యాఖ్యాతలు విశ్లేషించారు.

# తోతాపురి మామిడిపై ఏపీ నిషేధం ఎత్తి వేయాలని కర్ణాటక సీఎం లేఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తోతాపురి మామిడి పండ్ల దిగుమతి నిషేధం రెండు రాష్ట్రాల మధ్య కొత్త వివాదానికి దారితీస్తోంది. తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తూ, నిషేధాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిషేధం కొనసాగితే కర్ణాటక కూడా ప్రతీకార చర్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఏపీ నిర్ణయం వల్ల తీవ్ర సమస్యల్లో రైతులు చిత్తూరు జిల్లాలోని మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమ ఈ తోతాపురి మామిడిని ఎక్కువగా ఉపయోగిస్తుంది. ఈ వివాదం కారణంగా కర్ణాటకలోని మామిడి రైతులు, ముఖ్యంగా ఏపీ సరిహద్దు ప్రాంతాల్లోని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వీరంతా చిత్తూరు జిల్లాలోని విస్తృతమైన మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు. నిషేధానికి కారకమైన ఉత్తర్వులు వివాదానికి మూలం ఏపీలోని చిత్తూరు జిల్లా యంత్రాంగం ఈ నెల 7న జారీ చేసిన ఉత్తర్వులే. ఈ ఉత్తర్వుల ప్రకారం కర్ణాటకతో సహా పొరుగు రాష్ట్రాల నుంచి తోతాపురి మామిడి పండ్ల దిగుమతిని నిషేధించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి రెవెన్యూ, పోలీస్, అటవీ మరియు మార్కెటింగ్ శాఖలకు చెందిన బహుళ విభాగాల బృందాలను కీలక సరిహద్దు చెక్ పోస్టుల వద్ద మోహరించారు. దీనివల్ల మామిడి రవాణా నిలిచిపోయి, ఇరు రాష్ట్రాల మధ్య ఎంతో కాలంగా ఉన్న వాణిజ్య సంబంధాలకు అంతరాయం ఏర్పడింది. సహకార సమాఖ్యకు విఘాతం: సిద్ధరామయ్య సిద్ధరామయ్య లేఖలో ఇదొక ఏకపక్ష నిర్ణయమని, ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు కర్ణాటక నుంచి కూడా ప్రతిస్పందన చర్యలకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మార్కెటింగ్ మార్గాలు మూసుకుపోవడం వల్ల వేలాది మంది మామిడి రైతుల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని, పంట కోతల అనంతరం భారీ నష్టాలు వాటిల్లుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.స్పందన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ అడ్డంకులు స్పందన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ అడ్డంకులు ఎక్కువ కాలం కొనసాగితే ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేసే ప్రతి చర్యలను పరిశీలించాల్సి వస్తుందని కర్ణాటక హెచ్చరించింది.కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆందోళన కర్ణాటక ప్రభుత్వ ప్రధాన వ్యవసాయ వాణిజ్యం యథావిధిగా కొనసాగేలా చూడాలని ఆమె కోరారు. కేంద్రం స్పందించాల్సిన అవసరం ఈ పరిణామాల నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్‌ల మధ్య జరుగుతున్న ఈ తగాదాకు కేంద్రం మధ్య వర్తిత్వం చేయాలని రైతు సంఘాలు, వ్యాపారవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం నుంచి వచ్చే స్పందన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ అడ్డంకులు ఎక్కువ కాలం కొనసాగితే ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేసే ప్రతి చర్యలను పరిశీలించాల్సి వస్తుందని కర్ణాటక హెచ్చరించింది.



# విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణికులు



గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌లో విమానం కూలింది. ఆ విమానంలో సుమారు 242 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఆ రాష్ట్ర పోలీసు కంట్రోల్ రూమ్ ధ్రువీకరించింది. మధ్యాహ్నం ఒకటి నుంచి రెండు గంటల మధ్య విమానం కూలినట్లు భావిస్తున్నారు. విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణికులు : పోలీసు కంట్రోల్ రూమ్ డజన్ల సంఖ్యలో అంబులెన్సులు విమానం కూలిన ప్రదేశం నుంచి నల్లటి దట్టమైన పొగ వ్యాపిస్తున్నది. విమానం కూలిన ప్రదేశానికి డజన్ల సంఖ్యలో అంబులెన్సులు చేరుకున్నాయి. ఆ ఏరియాలో ట్రాఫిక్‌ను డైవర్ట్ చేశారు. కూలిన విమానం ప్రయాణికులదా లేక కార్గో విమానమా అన్న విషయాన్ని ధ్రువీకరించాల్సి ఉన్నది. ఎయిర్‌పోర్టు ప్రాంతం నుంచి గాయపడ్డవారిని ఆస్పత్రికి తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. మేఘనీనగర్ ప్రాంతంలో విమానం కూలినట్లు చెబుతున్నారు.విమానం నుంచి ఎగసిడపడుతున్న మంటల్ని ఆర్పుతున్నట్లు ఫైర్ ఆఫీసర్ జయేశ్ ఖాదియా తెలిపారు. ఎటువంటి రకమైన విమానం అన్న దానిపై స్పష్టం లేదని అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు.గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో గురువారం ఒక పెను విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఎయిరిండియాకు చెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ ఘటన స్థానిక మేఘాని నగర్ పరిధిలోని ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో జరిగినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దే రేందుకు సిద్ధమైన ఎయిరిండియా విమానం టేకాఫ్ ప్రక్రియలో ఉండగా ఈ దుర్ఘటన సంభవించింది. ప్రత్యక్ష సాక్షులు విమానం రన్‌వే పైనుంచి గాల్లోకి లేచే క్రమంలో సమీపంలోని చెట్టును బలంగా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. దీంతో విమానం అదుపుతప్పి కూలి పోయిందని ప్రత్యక్ష సాక్షులు కొందరు చెప్పినట్లు సమాచారం. ఈ ప్రమాద వార్త తెలియగానే విమానాశ్రయ అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు.ఈ సంఘట విమానాశ్రయ అధికారులు, డీజీసీఏ అధికారులు విచారణ ప్రారంభించారు.ప్రముఖ వ్యక్తులు ఈ ప్రమాదం జరిగిన విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో సాధారణ ప్రయాణికులే కాకుండా ప్రముఖ వ్యక్తులు కూడా ఉన్నారు. ముఖ్యంగా గుజరాత్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఈ విమానంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం ప్రస్తుతంకూడా ఈ విమానంలో కలకలం రేపుతోంది. అయితే, అందరూ సురక్షితంగా బయటపడ్డారని అధికారులు తెలిపినప్పటికీ, ప్రయాణి కులలో ఆందోళన నెలకొంది.

# తల్లికి వందనంలో చేతికందేది 2వేలే




ఆంధ్రప్రదేశ్‌లో తల్లికి వందనం పథకం నిధుల్ని విడుదల చేస్తోంది ప్రభుత్వం. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. మొత్తం 67,27,164 మంది విద్యార్థుల తల్లులకు రూ.8,745 కోట్లు జమ చేయనున్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా సరే ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున సాయం అంజేస్తామని ప్రభుత్వం తెలిపింది. అయితే ఏపీ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుకు సంబంధించి విడుదల చేసిన జీవోలో మాత్రం రూ.15వేలు కాకుండా రూ.13వేలు మాత్రమే ఇస్తున్నట్లు తెలిపింది. అమ్మ ఒడి తల్లికి వందనం రూ.15 వేల నుంచి తీసుకున్న రూ.2 వేలను పాఠశాలల అభివృద్ధితో పాటు నిర్వహణకు కేటాయి స్తున్నట్లు తెలిపింది. ఈ నిధులు ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో ఉండే అకౌంట్‌లకు జమ చేస్తారని తెలిపింది. గత ప్రభుత్వ హయాంలో కూడా అమ్మ ఒడి కింద రూ.15వేలు అందజేశారు. అప్పుడు కూడా ఈ రూ.15 వేలలోమిగిలిన రూ.13వేలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కూడా అదే ఫాలో అయ్యింది. ఒక్కొక్కరికి రూ.13వేల చొప్పున ఇవ్వబోతోంది. మార్గదర్శకాలు జారీ తల్లికి వందన పథకానికి సంబంధించి మార్గదర్శకాలను కూడా జీవోలో పొందు పరిచారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి మార్గ దర్శకాలను కూడా జీవోలో పొందు పరిచారు. పట్టణ ప్రాంతాల్లో రూ.12వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు లోపు ఆదాయం ఉన్నవాళ్లే ఈ పథకానికి అర్హులు. కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి పేరు రేషన్ కార్డులో కచ్చితంగా ఉండాలి. మాగాణి మూడు ఎకరాలలోపు, మెట్ట 10 ఎకరాలలోపు రెండు కలిపి 10 ఎకరాలలోపు ఉన్నవాళ్లే అర్హులు. నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు, ట్రాక్టర్, ట్యాక్సీ, ఆటోకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. నెలకు విద్యుత్ వాడకం ఏడాదికి సగటున 300 యూనిట్లు మించ కూడదు. పట్టణాలు, నగరాల్లో వెయ్యి చదరపు అడుగులకు మించి ఆస్తి ఉండ కూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఈ పథ కానికి అనర్హులు. పింఛన్ (రిటైర్డ్ ఉద్యో గులకు సంబంధించి) తీసుకునే వారు అనర్హులు. పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేల లోపు ఆదాయం ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు మిన హాయింపు. ఐటీ (ఇన్‌కమ్ ట్యాక్స్) ఫైల్ చేసేవారికి ఈ పథకం వర్తించదు. అవకాశం కల్పిస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు తల్లికి వందనం పథకంపై సమీక్ష చేశారు. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఆదేశించారు. నిధుల కొరత రాకుండా చూడాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు సూచించారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. అంతేకాదు ఒకవేళ సాంకేతిక సమస్యల కారణంగా ఎవరి పేర్లు అయినా రాకపోతే మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం.

# వంతెన నిర్మాణంపై విమర్శలు.. డిజైన్‌ను సమర్థించిన అధికారులు



ఒక వంతెనను 90 డిగ్రీల మలుపుతో నిర్మించారు. ఆ బ్రిడ్జిపై వెళ్లే వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశమున్నది. ఈ నేపథ్యంలో ఆ వంతెన నిర్మాణం పై విమర్శలు వెల్లు వెత్తాయి. అయితే బ్రిడ్జి డిజైన్‌ను అధి కారులు సమర్థించుకున్నారు. కొత్తగా రైల్వే ఓవర్ బ్రిడ్జి ఒక వంతెనను 90 డిగ్రీల మలుపుతో నిర్మించారు. ఆ బ్రిడ్జిపై వెళ్లే వాహనాలు ప్రమాదాల బారిన పడే అవ కాశమున్నది. ఈ నేపథ్యంలో ఆ వంతెన నిర్మాణంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే బ్రిడ్జి డిజైన్‌ను అధి కారులు సమర్థించుకున్నారు. బీజేపీ పాలిత మధ్య ప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. భోపాల్‌లోని ఐష్‌బాగ్ స్టేడియం సమీపంలో కొత్తగా రైల్వే ఓవర్ బ్రిడ్జిని రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించారు. 648 మీటర్ల పొడవు, 8.5 మీటర్ల వెడల్పు ఉన్న ఈ వంతెనలో ఒక చోట 90 డిగ్రీల మలుపు ఉన్నది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా, ఐష్‌బాగ్ రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంగా నిర్మించిన ఈ వంతెన ప్రారంభోత్సవానికి ముందే వివాదానికి కేంద్రంగా మారింది. 90 డిగ్రీల మలుపుపై విమర్శలు వెల్లు వెత్తాయి. ఇది భోపాల్‌లోని ఐష్‌బాగ్ రైల్ ఓవర్ బ్రిడ్జి. దీనిని పూర్తి చేయడానికి పీడబ్ల్యూడీకి పదేళ్లు పట్టింది. ఇది ఒక రకమైన ఇంజనీరింగ్ అద్భుతం లాంటిది. అధికారం, అవినీతి ప్రభుత్వాల చేతుల్లో ఉన్నప్పుడు, పుస్తకాలకే పరిమితమైన అసమర్థ ప్లానర్లు ప్రణాళికలు రూపొందించినప్పుడు, ఇంజనీర్లు మెరిట్ ద్వారా కాకుండా విరాళం ద్వారా డిగ్రీలు సంపా దించి నప్పుడు, మీరు వంతెనలకు బదులుగా విపత్తులను పొందుతారు.

# మస్క్ క్షమాపణలు స్వాగతించిన ట్రంప్ - కరోలిన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య జరిగిన వివాదం కొత్త మలుపు తిరిగింది. మస్క్ తన గత వ్యాఖ్యలపై క్షమాపణలు కోరడాన్ని ట్రంప్ స్వాగతించారని అమెరికా వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ వెల్లడించారు. ఆమె ప్రకారం ఎలాన్ మస్క్ చేసిన ప్రకటనను అధ్యక్షుడు స్వాగతంగా స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని తెలిపారు.



ప్రస్తుత ప్రభుత్వ కాంట్రాక్టులపై స్పష్టత లేదు.ఎలాన్ మస్క్ కు ప్రభుత్వం తిరిగి కాంట్రాక్టులు ఇస్తుందా? అనే ప్రశ్నపై స్పందించిన కరోలిన్, ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్చలు జరగలేదని పేర్కొన్నారు. మస్క్ క్షమాపణ తర్వాత సంబంధాలు మెరుగవుతున్నా, ప్రభుత్వ కాంట్రాక్టుల విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు. ఇది ట్రంప్-మస్క్ సంబంధాల్లో కొత్త ఒరవడి మొదలైనట్లు అనిపిస్తున్నప్పటికీ, అధికారికంగా సహకారం ప్రారంభమవుతుందా లేదా అనేది మరికొద్దిరోజుల్లో తేలనుంది.వివాదానికి తెరపడే సూచనలుమస్క్-ట్రంప్ మధ్య గతంలో ఏర్పడిన వ్యక్తిగత విమర్శలు, వ్యాపారపరమైన విభేదాలు పెద్ద దుమారాన్ని రేపాయి. అయితే తాజాగా క్షమాపణలతో మాటల తూటాలు తగ్గినట్లు కనిపిస్తోంది. మస్క్ ప్రభుత్వం, దేశ ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాలు అమెరికా రాజకీయాలు, టెక్ పరిశ్రమపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకుల అభిప్రాయం.

# ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకం తగ్గింపు



దేశంలో నూనెధరలు ఆకాశాన్నంటాయి. వినియోగదారులకు లాభాలు దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. కంపెనీలు ఇప్పుడు ముడి నూనె దిగుమతి చేసి దేశంలోనే శుద్ధి చేయడానికి ఆసక్తి చూపుతాయి. దేశీయ శుద్ధి పరిశ్రమకు పని పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వినియోగదారులకు తక్కువ ధరకు నూనె అందుబాటులోకి వచ్చే అవకాశం.ముడి చమురు శుద్ధి చేసిన చమురు ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75 నుండి 19.25 కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75 మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు.నిర్ణయానికి ముఖ్య ఉద్దేశం నూనె ధరల నియంత్రణ, వినియోగదారులకు గుండె నొప్పి తగ్గించడం, దేశీయ శుద్ధి పరిశ్రమకు ప్రోత్సాహం. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25 కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శుద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వంట నూనెల ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపగా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ద్వారా కొంత ఉపశమనం అందనుంది.

వివిధ కారణాల వల్ల పెరిగిన వంట నూనె ధరలపై కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకోవడం వినియోగదారులకు ఊరట కలిగించింది. దీని ప్రభావంతో వంట నూనెల ధరలు త్వరలో తగ్గనున్నాయి. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20 నుండి 10 కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.సెప్టెంబర్ 2024లో తీసుకున్న నిర్ణయం గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. అప్పట్లో దిగుమతి సుంకం పెంపు ద్వారా దేశీయ పరిశ్రమకు ప్రోత్సాహం కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. కానీ అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగి,

## ఇరాన్ హెచ్చరిక తో ట్రంప్ అనూహ్య నిర్ణయం!

ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకునేందుకు ఆ దేశంతో అమెరికా జరిపిన చర్చలు విఫలం కావడం పశ్చిమాసియాలో మరోసారి నిప్పుల కుంపటి రాజేసేలా కనిపిస్తోంది. ఇరాన్ తో జరిగిన చర్చల్లో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో అర్థాంతరంగా వెనక్కి తగ్గిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పైకి వేరే కారణం చెబుతున్నా పశ్చిమాసియా నుంచి బలగాల్ని వెనక్కి పిలిపిస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం సంచలనం రేపుతోంది. దీటుగా స్పందించిన ఇరాన్ అమెరికాతో జరిగిన అణుచర్చలు విఫలమైన నేపథ్యంలో ఇరాన్ దీటుగా స్పందిస్తోంది. అణ్వస్త్ర కార్యక్రమాలు నిలిపేస్తే గతంలో విధించిన ఆంక్షలు ఎత్తేస్తామన్న హామీతో అమెరికాతో చర్చలు జరిపిన ఇరాన్ మరిన్ని హామీలు కోరింది. దీంతో అమెరికా వాటిని అంగీకరించకుండా చర్చల్ని ఆపేసి వెనక్కి తగ్గింది. దీంతో ఇరాన్ ఆగ్రహంగా ఉంది. చర్చలు విఫలమైన వేళ అమెరికా తమ బలగాలతో దాడులు చేస్తుందన్న భయాల్ని తోసిపుచ్చిన ఇరాన్.. తమతో పెట్టుకుంటే ప్రత్యర్థికి తమ కంటే ఎక్కువ నష్టం చేసి తీరుతామని హెచ్చరించింది. ఈ పరిణామాలన్నీ పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతకు దారితీయబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌అమెరికా సంబంధాల్లో మరింత ఉద్రిక్తతలు, భద్రతా పరమైన పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.ఆత్మరక్షణలో ట్రంప్ ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను ఆత్మరక్షణలో పడేశాయి. ఇప్పటికే పశ్చిమాసియా దేశాల్లో వివిధ కారణాలతో మోహరించిన తమ బలగాల్ని అక్కడే కొనసాగిస్తే ఇరాన్ దాడి చేసే అవకాశాలు ఉన్నాయన్న భయంతో వాటిని వెనక్కి పిలిపిస్తూ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా బలగాలు దాడులకు దిగితే వారి స్థావరాలు తమకు అందుబాటులోనే ఉన్నాయన్న విషయం గుర్తుంచుకోవాలన్న ఇరాన్ హెచ్చరిక ప్రభావంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు.తమ దేశంలోనే కాదు విదేశాల్లో సైతం భద్రత అవసరం దీనిపై స్వయంగా ట్రంప్ ను మీడియా ప్రశ్నిస్తే ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు లేవని, వాటిని సంపాదించుకునే అవకాశం ఆ దేశానికి ఇవ్వబోమని తేల్చేశారు. అటువంటప్పుడు పశ్చిమాసియా నుంచి బలగాల ఉపసంహరణ ఎందుకని ప్రశ్నిస్తే అమెరికా పౌరులకు తమ దేశంలోనే కాదు విదేశాల్లో సైతం భద్రత కల్పించాల్సిన బాధ్యత తమకు ఉందని చెప్పుకొచ్చారు. ఇరాన్ దాడులు చేస్తే తమ స్థావరాలే లక్ష్యమవుతాయని భావించిన ట్రంప్, తమ బలగాలను బహ్రెయిన్, కువైట్ లాంటి దేశాల నుండి వెనక్కి పిలిపిస్తున్నారు. డియా ప్రశ్నలకు స్పందించిన ట్రంప్, ఇరాన్‌కు అణ్వాయుధాలు సంపాదించేందుకు అవకాశం ఇవ్వబోమని స్పష్టంగా తెలిపారు.

# వివిధ దేశాల్లో విజయ్ మాల్యా ఆస్తులివే?

విజయ్ మాల్యా భారతదేశంతో పాటు విదేశాల్లో కూడా అనేక విలాసవంతమైన ఆస్తులను కలిగి ఉన్నాడు. ఇతని మీద ఉన్న కేసులు, అరెస్టు వారెంట్లు ఉన్నప్పటికీ విదేశాల్లోని కొన్ని ఆస్తులు ఇంకా అతని పేరుపైనే ఉన్నట్లు వార్తా కథనాల్లో పేర్కొనబడ్డాయి. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు.మాల్యా క్లెయిమ్ చేసుకున్న ఆస్తుల విలువ విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్టు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను నిధి, ఈడీ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యా కు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వ్యాపారాలు ఉన్నాయి.మాల్యా యొక్క విదేశీ ఆస్తులు ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి 1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. బ్రిటన్‌లోని



హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా, బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్, అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం, అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్, ఫ్రాన్స్‌లోని సెయింట్‌మార్గరైట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్. యునైటెడ్ కింగ్‌డమ్..28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ ఛైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు. ఇది కేన్స్ సమీపంలోని సెయింట్‌మార్గరైట్ ద్వీపంలో ఉంది.కీలక వ్యాఖ్యలు మాల్యాఅనేక దేశాల్లో విలాసవంతమైన ఆస్తులను కొనుగోలు చేశాడు. కానీ చాలా ఆస్తులపై భారత ప్రభుత్వం మరియు బ్యాంకులు పట్టు పెడుతోంది. ఇతని ఆరోపణ ప్రకారం, తాను తీసుకున్న రుణాల కంటే ప్రభుత్వం ఎక్కువ మొత్తాన్ని రికవర్ చేసింది. బహుళ దేశాల్లో ఆస్తులు ఉండటం వల్ల, మాల్యాను భారతకు తిరిగిరావడం చట్టపరంగా అడ్డంకులు వస్తున్నాయి. విజయ్ మాల్యా ఒకప్పుడు భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన వ్యాపారవేత్త. కానీ ఇప్పుడాయన ఉన్న కేసులు, ఆస్తుల స్వాధీనీకరణ వంటి అంశాలు అతని జీవితం మొత్తాన్ని మార్చేశాయి. ఆయన పేరున ఉన్న విదేశీ ఆస్తుల విలువ, లగ్జరీ స్థాయికి తగినదే. అయినప్పటికీ, చట్టపరమైన సమస్యలు ఆయన ఆస్తుల రక్షణపై ప్రశ్నలు వేస్తున్నాయి.


# సోదరుడి హత్యపై శ్రస్తి రఘువంశీ ఏమన్నారంటే?




మేఘాలయలో జరిగిన రాజా రఘువంశీ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా రాజా భార్య సోనమ్ రఘువంశీ. ఈ నేపథ్యంలో రాజా సోదరి శ్రస్తి రఘువంశీ తన సోదరుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమె రూపొందిస్తున్న వీడియోలు, రీల్స్ సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయి. అయితే వీటిపై కొంతమంది నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించడంతో, ఆమెపై తీవ్రంగా వ్యతిరేకత మొదలైంది.

సోషల్ మీడియాలో శ్రస్తి రఘువంశీకి ఎదురవుతున్న విమర్శలు శ్రస్తి తన సోదరుడి మరణంపై అవగాహన కల్పిస్తూ, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రీల్స్ చేస్తున్నారు. అయితే, కుటుంబ విషాదాన్ని ఆన్‌లైన్‌లో ప్రచారం పొందేందుకు వాడుకుంటున్నారని కొందరు నెటిజన్లు ఆమెపై ఆరోపణలు గుప్పించారు. ఫాలోవర్లను పెంచుకోవడానికి ఇంతగా దిగజారాలా అంటూ మండిపడుతున్నారు.శ్రస్తి వివరణ:నేను మౌనంగా ఉండి ఉంటే హంతకులు దొరికేవారా?"ఈ విమర్శలపై శ్రస్తి తాజాగా తీవ్రంగా స్పందించారు. ఆమె మాట్లాడుతూ - తాను మౌనంగా ఉండి ఉంటే, తన సోదరుడి హత్య కేసు రెండు మూడు రోజుల్లోనే మూతపడి ఉండేదని, హంతకుల జాడ కూడా దొరికేది కాదని ఆమె అన్నారు. నా తమ్ముడి మరణాన్ని అడ్డుపెట్టుకుని ఫాలోవర్లను, వ్యూస్‌ను పెంచుకుంటున్నానని ఎవరైతే అంటున్నారో, అది నిజం కాదు. నేను పోస్టులు పెట్టి, అవి వైరల్ కాకపోయుంటే, బహుశా హంతకులు ఇంకా దొరికేవారు కాదేమో. మేం మౌనంగా ఉంటే ఈ కేసు రెండు మూడు రోజుల్లోనే మూసివేయబడేది. ఇలాంటి ఎన్నో కేసులు చూశాం - హంతకులు దొరికేవారు కాదు" అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారునా తమ్ముడి కోసం ఎవరితోనైనా పోరాడతా"శ్రస్తి తన సోదరుడి కోసం చివరి వరకు పోరాడతానని స్పష్టం చేశారు. హత్యకు గురైన తన సోదరుడి కోసం తాను చేయగలిగినదంతా చేస్తానని శ్రస్తి స్పష్టం చేశారు. ఎవరితో పోరాడాల్సి వచ్చినా, ఎక్కడికి వెళ్లాల్సి వచ్చినా, నా గొంతు అందరికీ చేరేలా చూస్తాను. దీనికి భిన్నంగా ఎవరు ఏమన్నా అది తప్పే. నన్ను అన్నిచోట్లా ట్రోల్ చేస్తున్నారని నాకు తెలుస్తోంది. కానీ మీరు నా సోదరుడి కోసం ఏం చేస్తున్నారు? నన్ను నిందిస్తున్నారు అంతే. కానీ ఓ సోదరి తన సోదరుడి కోసం ఎలా గొంతెత్తుతుందో మీరు ఆలోచించాలి. నాకు మద్దతు ఇవ్వాలి, సహాయం చేయాలి. కానీ మీరు నన్నే నిందిస్తున్నారు. ఏం చెప్పాలో నాకు తెలియడం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్రంగా వైరల్ అయిన ఆమె రీల్ ఇన్‌స్టాగ్రామ్‌లో 4,81,000 మంది ఫాలోవర్లు ఉన్న శ్రస్తి, తన సోదరుడు రాజా, సోనమ్‌ల వివాహ చిత్రాన్ని, ఓ వీడియోను నేపథ్యంగా ఉంచి సోనమ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ ఓ వీడియో పోస్ట్ చేయడంతో ఈ వ్యతిరేకత మొదలైంది. నా సోదరుడు సోనమ్ రఘువంశీతో ఏడు జన్మల పాటు ఉంటానని ప్రమాణం చేశాడు, కానీ ఆమె ఏడు రోజులు కూడా అతనితో ఉండలేకపోయింది. ఇంత దారుణంగా చంపేంత తప్పు మా అన్న ఏంచేశాడు? నీకు వేరొకరు నచ్చితే అతడితో పారిపోవచ్చు కదా. మా అన్నను ఎందుకు చంపావు? ఒకరి సోదరుడిని, ఒకరి కుమారుడిని ఎందుకు దూరం చేశావు?" అంటూ శ్రస్తి కన్నీటిపర్యంతమయ్యారు.

# రిటెయిల్ రుణాలపై పీఎన్‌బీ ఫోకస్!





పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు దినివీ అశోక్ చంద్ర తాజా సమావేశంలో బ్యాంక్ వ్యాపార వ్యూహాలను స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా రిటెయిల్, వ్యవసాయం మరియు రుణాలపై బ్యాంక్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో.. మూడో త్రైమాసికం నుంచి నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఎం)లో వృద్ధి కనిపించే అవకాశం ఉందని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అశోక్ చంద్ర అన్నారు. వడ్డీ ఆదాయానికి సంబంధించి స్థిరతను లక్ష్యంగా పెట్టుకున్నారు. నిధుల సమీకరణ ఖర్చు తగ్గే అవకాశం ఉన్నందున డిపాజిట్ రేట్లపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.వడ్డీ రేట్ల తగ్గింపు ప్రభావం పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అశోక్ చంద్ర సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవలి సమీక్షలో సీఆర్ఆర్‌లో ఆర్‌బీఐ కోత విధించడం వల్ల తమ బ్యాంకుకు రూ.15,000 కోట్ల నిధులు అందుబాటులోకి వస్తాయని, వీటిని రుణాలకు మళ్లించడం ద్వారా బ్యాంకుకు వడ్డీ ఆదాయం పెరుగుతుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 2.93 శాతంగా ఉందని, 2025 26లోనూ ఇది 2.9 శాతంగా ఉండొచ్చన్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు వల్ల, నిధుల సమీకరణ వ్యయాలూ దిగి వస్తాయని.. డిపాజిట్ రేట్లపై తాము త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. వడ్డీ ఆదాయం టార్గెట్లు రిటెయిల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈల రుణాలపై దృష్టి సారిస్తున్నామని, ఈ ఆర్థిక సంవత్సరంలో 10 12 వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. మొత్తం రుణాల్లో ఇవి 58 శాతానికి చేరుతాయని అంచనా వేశారు. బ్యాంకు నిరర్థక ఆస్తులను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ రుణాల వృద్ధిపైనా ఆశాభావంతోనే ఉన్నట్లు పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.35 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు ఇచ్చామన్నారు. ముఖ్యంగా రెన్యూవబుల్ ఎనర్జీ, విద్యుత్తు, స్టీల్, మౌలిక వసతుల ప్రాజెక్టులకు అప్పులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల కోసం రూ.25 లక్షల వరకూ రుణాలను డిజిటల్ పద్ధతిలో సులభంగా జారీ చేస్తున్నామని తెలిపారు. శివితీ యొక్క వ్యూహం స్పష్టంగా గ్రాస్ క్రెడిట్ గ్రోత్, వడ్డీ ఆదాయ పెరుగుదల, కార్పొరేట్ మరియు వృద్ధి పై దృష్టిని చూపుతోంది. అశోక్ చంద్ర నేతృత్వంలో బ్యాంక్ లాభదాయకత పెంచే మార్గాల్లో అడుగులు వేస్తోంది.




# భారత కంపెనీల ప్రతినిధులు చైనాకు పయనం

వాహనాల తయారీలో ముఖ్యంగా విద్యుత్తు వాహనాలకు అవసరమైన రేర్ ఎర్త్ మాగ్నెట్స్ కోసం, చైనా వెళ్లేందుకు దేశీయ వాహన తయారీ కంపెనీల ప్రతినిధులు సిద్ధమవుతున్నారు. అమెరికా టారిఫ్‌ల నేపథ్యంలో, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, సంబంధిత మాగ్నెట్‌ల ఎగుమతిపై ఏప్రిల్ 4 నుంచి చైనా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఏడు రేర్త్ ఎర్త్ మాగ్నెట్స్‌కు ప్రత్యేక ఎగుమతి లైసెన్సులను ఆ దేశం తప్పనిసరి చేసింది. అంతర్జాతీయ ఎగుమతి ఆంక్షల దెబ్బ అంతర్జాతీయ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ప్రాసెసింగ్ సామర్థ్యంలో 90 శాతానికి పైగా చైనాలోనే ఉంది. వీటి ఖరీదు మరీ ఎక్కువ కాకపోయినా, వాహనాలు, గృహోపకరణాలు, స్వచ్ఛ ఇంధన పరికరాల తయారీలో ఇవి కీలకమైనందున.. అమెరికాతో పాటు ప్రపంచ దేశాలపైనా ప్రభావం పడుతోంది. 46 వారాలకు సరిపడా వీటి నిల్వలు మన కంపెనీల వద్ద ఉన్నాయని.. అంతకుమించి దిగుమతుల్లో జాప్యం చోటుచేసుకుంటే, మన వాహన పరిశ్రమపైనా ప్రభావం పడుతుందని అంచనా.భారత్‌లో కల్లోలంగా మారిన పరిణామంసమేరియమ్, గడోలినియం, టెర్బియం, డైస్ప్రోజియం, లూటెటియం వంటి కీలక ఖనిజాలను విద్యుత్తు మోటార్లు, బ్రేకింగ్ సిస్టమ్, స్మార్ట్ ఫోన్లు, మిసైల్ సాంకేతికతలో వాడతారు. విద్యుత్తు వాహనాల తయారీకి ఇవి అత్యంత ప్రధానం. హైబ్రిడ్ వాహనాలు సైతం ప్రొపెల్షన్ కోసం వీటిపై ఆధారపడతాయి. సంప్రదాయ ఇంధన (ఐసీఈ) వాహనాల తయారీలోనూ పవర్ స్టీరింగ్, ఇతర మోటరైజ్డ్ వ్యవస్థల కోసం వీటిని వినియోగిస్తున్నారు. ద్విచక్ర వాహనాల ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని క్రిసిల్ అంచనా వేస్తోంది.50 మంది ప్రతినిధులకు వీసా 40-50 మంది భారత వాహన తయారీ సంస్థల ఎగ్జిక్యూటివ్‌లు రేర్ ఎర్త్ మాగ్నెట్స్ దిగుమతుల చర్చల కోసం చైనా ప్రయాణానికి సిద్ధమయ్యారు. అయితే, చైనా వాణిజ్య శాఖ అనుమతులు రావాల్సి ఉంది. దీనిపై సమావేశాలు త్వరలో జరిగే అవకాశముంది. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ దిగుమతుల కోసం 4050 మంది కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లకు వీసా లభించిందని.. అయితే ఈ విషయమై జరిగే సమావేశానికి చైనా వాణిజ్య శాఖ నుంచి అనుమతులు రావడమే తరువాయి అని చెబుతున్నారు. అమెరికా-చైనా మధ్య కొత్త ఒప్పందంలండన్‌లో జరిగిన చర్చల అనంతరం చైనా తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య యుద్ధంలో ఇది ఒక మేలు మలుపని అభివర్ణించారు. కొత్త వాణిజ్య ఒప్పందం కింద చైనా నుంచి అన్ని రేర్ ఎర్త్ మాగ్నెట్స్‌ను అమెరికా పొందనుందని తెలిపారు.. ఇందుకు ప్రతిగా అమెరికా కళాశాలలు, యూనివర్సిటీల్లో చైనా విద్యార్థులకు అనుమతులు ఇస్తామన్నారు.భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు ప్రస్తుతం ఉన్న నిల్వలు తక్కువగా ఉండటంతో, భారత నిజు పరిశ్రమ ఘాటైన జాప్యానికి లోనయ్యే ప్రమాదం.దీన్ని నివారించేందుకు ఇతర ప్రత్యామ్నాయ దేశాల నుంచి దిగుమతుల మార్గాలు అన్వేషించాల్సిన అవసరం. చైనా ఎగుమతులపై విధించిన నియంత్రణలు అంతర్జాతీయంగా ప్రత్యేకించి విద్యుత్తు వాహన రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. భారతదేశానికి ఇది ఒక హెచ్చరికగానూ, స్థిరమైన సరఫరా దారుల వెతుకుల కోసం సాంకేతిక, వ్యూహాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్న పరిస్థితి.




# ప్రెసిడెంట్ గా తొలిసారి భారత సంతతి వ్యక్తి

అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆరోగ్య సంస్థ అయిన అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి తొలిసారిగా భారత సంతతికి చెందిన వ్యక్తి ఎన్నికయ్యారు. శ్రీనివాస్ ముక్కమల అనే వైద్య నిపుణుడు ఈ ఘనత సాధించారు. 178 ఏళ్ల నాటివున్న తిలీతి చరిత్రలో ఇది ఒక మైలురాయి. ఆయనను అధికారికంగా చికాగోలో జరిగిన ఈవెంట్‌లో తిలీతి ప్రెసిడెంట్‌గా ప్రకటించారు. ఆయన్ను ఎన్నుకోవడం పట్ల వైద్య వర్గాలు అభినందనలు తెలుపుతున్నాయి.వైద్య సేవల్లో నిఖార్సైన సేవలు డాక్టర్ శ్రీనివాస్ ముక్కమల ఆరోగ్య రంగంలో ఆర్గనైజ్డ్ మెడిసిన్ విభాగంలో ఎంతో కాలంగా సేవలందిస్తున్నారు. అనేకమంది రోగులకు అత్యుత్తమ చికిత్సను అందించడంలో ఆయన విశేష కృషి చేశారు. కూడా ఆయన సేవలను ప్రశంసిస్తూ-వైద్యులకు మార్గదర్శకుడిగా, ఆరోగ్య పరిరక్షణలో మార్గాన్ని చూపిన వ్యక్తి" అంటూ కొనియాడింది. వైద్య విధానాల్లో నూతన ఆవిష్కరణలు, మెరుగైన సేవల కోసం ఆయనచేసిన కృషి విలక్షణమైనదిగా గుర్తించారు.బ్రెయిన్ క్యాన్సర్‌ను జయించిన సమర్థవంతుడుఇటీవల డాక్టర్ శ్రీనివాస్ ముక్కమల బ్రెయిన్ క్యాన్సర్ బారిన పడ్డారు.అయితే ఆయన దాన్ని విజయవంతంగా జయించిమళ్లీసామాజికసేవల్లోకి అడుగుపెట్టారు. ఇది ఆయన కు నిదర్శనమని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. తిలీతి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, అమెరికా ఆరోగ్య వ్యవస్థలో సమానత్వం, నాణ్యత, అందుబాటులో మెరుగులు తీసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఇన్వెస్టర్లుకాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి.ఉదయం9:28 గంటల సమయంలో సెన్సెక్స్ 72 పాయింట్ల లాభంతో 82,596 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 30 పాయింట్ల లాభంతో 25,172 వద్ద ఉన్నాయి. మార్కెట్లు ఫ్లాట్‌గా ప్రారంభమైనా కొంత లాభాల్లో కొనసాగుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం ఏషియన్ పెయింట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్ సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్ లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇన్ఫోసిస్, ఎటర్నల్, టెక్‌మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, ఐటీసీ, టీసీఎస్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి . డాలరుతో రూపాయి మారకం విలువ 85.46 వద్ద ప్రారంభమైంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.35 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,394.50 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.విదేశీ దేశీయ మదుపర్ల లావాదేవీలు అమెరికా మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 0.50 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.27 శాతం నష్టపోగా.. డోజోన్స్ మాత్రం ఫ్లాట్‌గా ముగిసింది. ఆసియా మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.71 శాతం, హాంగ్‌సెంగ్ 0.60 శాతం, షాంఘై 0.04 శాతం నష్టంతో కదలాడుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ మాత్రం 0.22 శాతం లాభంతో ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం నికరంగా రూ.446 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.1,585 కోట్లషేర్లను కొనుగోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్లు ఫ్లాట్‌గా ప్రారంభమైనప్పటికీ, స్థిరతగా కొనసాగుతు న్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి స్పష్టత లేమి ఉండటం వల్ల మదుపర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్‌కు బలాన్నిస్తుండగా, రూపాయి స్థిరంగా కొనసాగుతోంది.

## మరో హనీమూన్ మర్డర్.. ఐస్‌క్రీం ఫ్రీజర్‌లో మృతదేహం!

>>4


వార్త

అందం కంటిని మాత్రమే ఆకట్టుకుంటుంది. మంచితనం హృదయాన్ని దోచుకుంటుంది.

- రామకృష్ణ పరమహంస

## జాతీయ మాన్‌సూన్ టోర్నీలో సత్తాచాటిన రవికుమార్





జాతీయ మాన్‌సూన్ రెగెట్టా చాంపియన్‌షిప్ హైదరాబాద్ హుసేన్‌సాగర్ వేదికగా జరుగుతోంది. ఈ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ సెయిలర్ రవికుమార్ బన్నెవోలు సత్తాచాటాడు. బుధవారం జరిగిన బాలుర అండర్15 అప్టిమిస్టిక్ ఫ్లీట్‌లో బరిలోకి దిగిన రవికుమార్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్‌లో చదువుతున్న రవికి తొలుత మెరుగైన ఆరంభం దక్కినప్పటికీ ఆరో స్థానానికి పడిపోయాడు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన యువ సెయిలర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, రవికుమార్ తన ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో పలు పోటీల్లో విజేతగా నిలిచిన రవికుమార్‌కు ఈ రెగెట్టా ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. ఈ పోటీలో ప్రారంభంలోనే మంచి జోష్‌తో సాగిన అతని ప్రయాణం మధ్యలో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, చివరకు ఆరో స్థానాన్ని దక్కించుకుని మన్ననలు పొందాడు. ఆదిలోనే సముద్రపు గాలుల దిశను అంచనా వేసుకుంటూ, తన బోటును చక్కగా నడిపిన రవికుమార్ మిగతా పోటీదారులకు గట్టి పోటీ ఇచ్చాడు. తొలి రెండు రౌండ్లలో అతను మూడో స్థానం వరకు చేరి ఆకట్టుకున్నాడు. అయితే మూడవ రౌండ్ నుంచి గాలుల మార్పులు, నీటి ప్రవాహ ప్రభావంతో కొంత వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. అయినప్పటికీ, అతని పట్టుదల, స్థిరత్వం, బోటును నియంత్రించే నైపుణ్యం వీటితో ఆరో స్థానాన్ని నిలబెట్టుకోగలిగాడు. తారా అనాథ ఆశ్రమానికి చెందిన నవీన్‌ను వెనక్కి నెడుతూ టాప్‌లో నిలిచాడు. బాలికల అండర్15 విభాగంలో తమిళనాడు యువ సెయిలర్ శ్రేయకృష్ణ ఒక దశలో 9వ స్థానానికి పడిపోయినా, అద్భుతంగా పుంజుకుని అగ్రస్థానంలోకి రాగా, లాహిరి(తెలంగాణ) రెండో స్థానంలో ఉంది. బాలుర సబ్‌జూనియర్ కేటగిరీలో తెలంగాణకు చెందిన రిజ్వాన్ మహమ్మద్ టాప్‌లో దూసుకెళుతున్నాడు. మలేషియాలో ఈనెల 16 నుంచి మొదలయ్యే యూత్ ఇంటర్నేషనల్ సెయిలింగ్ టోర్నీకి హైదరాబాద్ నుంచి 10 సెయిలర్లు ఎంపికయ్యారు.



## విమానం కూలిన ఘటనపై సమాచారాన్ని సేకరిస్తున్నాం : ఎయిర్ ఇండియా



అహ్మదాబాద్‌లో విమానం కూలిన ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. తన ఎక్స్ అకౌంట్‌లో ప్రమాదం గురించి పోస్టు చేసింది. ఫ్లయిట్171 కూలినట్లు చెప్పింది. అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్‌కు ఆ విమానం వెళ్తున్నట్లు తన ట్వీట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ వెల్లడించింది. అహ్మదాబాద్‌లో విమానం కూలిన ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. తన ఎక్స్ అకౌంట్‌లో ప్రమాదం గురించి పోస్టు చేసింది. ఫ్లయిట్ ఐ171 కూలినట్లు చెప్పింది. అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్‌కు ఆ విమానం వెళ్తున్నట్లు తన ట్వీట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ వెల్లడించింది. జూన్ 12వ, 2025 తేదీన ప్రమాదం జరిగినట్లు చెప్పింది. ప్రస్తుతం ఆ దుర్ఘటనకు చెందిన సమాచారాన్ని సేకరిస్తున్నామని, వీలైనంత త్వరలో ఆ విషయాలను తమ ఎక్స్ ఖాతాలో వెల్లడించనున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విపత్తులో ప్రభావితమైన ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి, వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఈ దుర్ఘటనకు గల కారణాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## నటి కల్పిక గణేశ్‌పై కేసు నమోదు.. కారణం ఏంటంటే?



టాలీవుడ్ నటి కల్పిక చిక్కుల్లో పడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ప్రిజం పబ్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన కారణంగా గచ్చిబౌలి పోలీసులు నటిపై కేసు నమోదు చేశారు. గత నెల 29 ప్రిజం పబ్ లో బిల్ పే చేయకుండా పబ్ సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించిందని, తమ సిబ్బందిని బూతులు తిట్టడంతోపాటు బాడీ షేమింగ్ చేసిందని, ప్లేట్స్ విసిరేయడం జరిగిందంటూ పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆమెపై 324(4), 352, 351(2) తీవిళీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. క్షమాపణ చెప్పాలంటూ బర్త్ డే కేక్ విషయంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరగ్గా సిబ్బందిని కల్పిక బూతులు తిట్టిందని పబ్ యాజమాన్యం ఆరోపించింది. ఇదిలా ఉంటే గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రిజం పబ్ లో బర్త్ డే వేడుకలు నిర్వహించారని బర్త్ డే కేక్ విషయంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరగ్గా పబ్ సిబ్బంది తనపై దాడి చేశారని కల్పిక తెలిపింది. తన పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తించి బూతులు తిట్టారని తనకు క్షమాపణ చెప్పాలంటూ పబ్ బయట కల్పిక వాగ్వాదానికి దిగింది. ఇక ఇప్పుడు కల్పికపై కేసు నమోదు చేశారు పోలీసులు. సినిమాల్లో మంచి గత నెల 29న కల్పిక గణేష్ బర్త్‌డే కావడంతో తన ఫ్రెండ్స్‌కి ప్రిజం పబ్ లో పార్టీ ఇచ్చింది. బర్త్ డే కేక్ విషయమై పబ్ నిర్వాహకులకు, కల్పికకి గొడవ జరిగింది. ఆ వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఇప్పుడు ఇదే విషయమై పబ్ యాజమాన్యం ఫిర్యాదుతో గచ్చిబౌలి పీఎస్‌లో కల్పికపై కేసు నమోదైంది. కాగా కల్పిక, సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, యశోద, నమో వెంకటేశా, జులాయి, సారొచ్చారు, హిట్1, పడి పడి లేచే మనసు వంటి సినిమాల్లో మంచి పేరే సంపాదించుకుంది. కొన్ని వెబ్‌సిరీసుల్లోనూ నటించింది. కానీ కొన్నాళ్ల క్రితం వరుస వివాదాల్లో చిక్కుకున్న కల్పిక ఇప్పుడు ఈ పబ్ వివాదంతో వార్తల్లో నిలిచింది.

## డబ్ల్యూటీసీ ఫైనల్లో చరిత్ర సృష్టించిన రబడా



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో భాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబడా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాపై అత్యంత తక్కువ స్ట్రైక్‌రేట్‌తో 50 వికెట్ల మైలు రాయి అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే అతను జస్‌ప్రీత్‌బుమ్రా రికార్డ్‌ను అధిగమించాడు. టెస్ట్ ఫార్మాట్‌లో ఆస్ట్రేలియాపై 64 మంది బౌలర్లు 50ప్లస్ వికెట్లు తీయగా ఇందులో బుమ్రా, రబడా మాత్రమే 40 కంటే తక్కువ స్ట్రైక్‌రేట్ నమోదు చేశారు. రబడా 38 బంతులకు ఓ వికెట్ తీయగా బుమ్రా 39.9 బంతులకు ఓవికెట్ పడగొట్టాడు. రబడా తొలి ఇన్నింగ్స్‌లో(5/51)ఐదు వికెట్లుపడగొట్టి ఈ ఫీట్ సాధించాడు. స్ట్రైక్ రేట్ ఆస్ట్రేలియా పైఅత్యధిక స్ట్రైక్‌రేట్ కలిగిన బౌలర్లలో కగిసో రబడా(38), జస్‌ప్రీత్‌బుమ్రా(39.9)తర్వాతలోహ్‌మన్(42.9), బిల్లీ బార్నెస్(44.8), డేల్ స్టెయిన్(46.2) ఉన్నారు. అలాగే టెస్ట్ క్రికెట్ లో 150కి పైగా వికెట్లు తీసిన బౌలర్లలో బెస్ట్ స్ట్రైక్ రేట్ కలిగిన బౌలర్‌గా కూడా రబడా నిలిచాడు. అతను 39.1 బంతులకు ఓ వికెట్ తీసాడు. 100 ప్లస్ వికెట్లు తీసిన బౌలర్లలో రబడా కంటే ముందు లెహ్‌మన్ బెస్ట్ స్ట్రైక్‌రేట్ కలిగి ఉన్నాడు. 1896లో చివరి మ్యాచ్ ఆడిన అతను 112 వికెట్లు తీసాడు. టెస్ట్‌ల్లో 203 మంది బౌలర్లు 100 ప్లస్ వికెట్లు తీసారు. టెస్ట్ వికెట్లు టెస్ట్‌ల్లో సౌతాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రబడా నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతను అలన్ ఆంథోని డొనాల్డ్ ను అధిగమించాడు. డొనాల్డ్ 72 టెస్ట్‌ల్లో 330 వికెట్లు తీయగా రబడా 71 టెస్ట్‌లో 333 వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికా తరఫున అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో డేల్ స్టెయిన్(439), షాన్ పొలాక్(421) ఎన్తిని(390) రబడా కంటే ముందున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్ చరిత్రలో ఐదు వికెట్ల ఘనతను అందుకున్న రెండో బౌలర్‌గా రబడా నిలిచాడు. గతంలో న్యూజిలాండ్ పేసర్ కైల్ జేమీసన్ ఈ ఫీట్ సాధించాడు. తొలి ఇన్నింగ్స్ సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబడా(5/51), మార్కో యాన్సెన్(3/49) రఫ్ఫాడించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకే కుప్పకూలింది. బ్యూ వెబ్‌స్టర్(92 బంతుల్లో 11 ఫోర్లతో 72), స్టీవ్ స్మిత్(112 బంతుల్లో 10 ఫోర్లతో 66) హాఫ్ సెంచరీలతో ఆసీస్‌ను ఆదుకున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో హింస.. 40 మంది అరెస్టు

ఓ వివాదాస్పద భూమిలో షాపు ఏర్పాటు ఘర్షణకు దారి తీసింది. పశ్చిమ బెంగాల్‌లో రెండు గ్రూపులు కొట్టుకున్నాయి. ఆ ఘర్షణల్లో శివాలయాన్ని ధ్వంసం చేశారు. ఈ కేసులో 40 మందిని అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగనాస్ జిల్లాలో హింస చోటుచేసుకున్నది. రెండు వర్గాల ప్రజలు విధ్వంసానికి దిగారు. మిటాబ్రుజ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రబీంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న మహేస్తల ప్రాంతంలో నిర్మించిన శివాలయాన్ని కొందరు ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న ఆక్రమిత ప్రాంతంలో కొందరు షాపులు ఏర్పాటు చేయడంతో గొడవ జరిగింది. వివాదాస్పద భూమి విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. రెండు వర్గాల ప్రజలు రాళ్లు రువ్వుకున్నారు. ఓ మోటారు సైకిల్‌కు నిప్పుపెట్టారు. ఘర్షణలను అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు గాయపడ్డారు. శివాలయం ధ్వంస మహేస్తల హింసకు చెందిన కేసులో బెంగాల్ పోలీసులు ఇప్పటి వరకు 40 మందిని అరెస్టు చేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ హింసకు చెందిన ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి తన ఎక్స్ అకౌంట్‌లో ఈ హింసపై స్పందించారు. ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. మహేస్తలలోని వార్డు నెంబర్ 7లో శివాలయాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధీనంలో ఉన్న భూమిని అల్లరిమూకలు ఆక్రమించినట్లు పేర్కొన్నారు. ఆలయం వద్ద హిందువుల షాపులను, తులసీ కోటను ధ్వంసం చేశారని ఆరోపించారు.



## సైలెంట్‌ప అతడి ఫైడ్.. త్రిష కామెంట్



హీరోయిన్ త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దక్షిణాది సినీ పరిశ్రమలో గత 20 ఏళ్లుగా తనదైన శైలితో, ప్రత్యేక గుర్తింపుతో ప్రేక్షకుల మనసు దోచుకుంటోన్న నటి త్రిష. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషల్లో నటించి, అన్ని ఇండస్ట్రీలలో స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసిన త్రిష, తనదైన సొగసుతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. 1999లో జోడి చిత్రంలో చిన్న పాత్రతో సినీప్రయాణం స్టార్ట్ చేసిన త్రిష, ఆ తర్వాత నీ మనసు నాకు తెలుసు సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత ప్రభాస్ సరసన వర్షం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీకి సౌత్ ఇండస్ట్రీలో విపరీతంగా అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విజయంతో త్రిష క్రేజ్ అంతు లేకుండా పెరిగింది. తెలుగు చిత్రసీమతో పాటు తమిళ ఇండస్ట్రీలోనూ ఆమెకు భారీగా అవకాశాలు వచ్చాయి. ప్రధాన పాత్ర త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే, కథానాయికగా తెరపై తన ప్రత్యేకతను చాటుకుంది. కమర్షియల్ సినిమాల్లో మాత్రమే కాకుండా క్లాస్ చిత్రాల్లోనూ సజావుగా నటించగల సత్తా ఉన్న నటి ఆమె. ఆమె నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కోడి, 96, గిలీ, తిరుపాచి, కురువి, లియో వంటి ఎన్నో సినిమాల్లో గుర్తుండిపోయే పాత్రలు పోషించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయింది. ఈ ఏడాది వరుసగా హ్యాట్రిక్ హిట్టు కొట్టిన త్రిష ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో మరిన్ని చిత్రాల్లో కనిపించనుంది. ఇదిలా ఉంటే గతంలో త్రిషకు సంబంధించిన ఓ పాత ఇంటర్వ్యూ వీడియో నెట్టింట తెగ వైరలవుతుంది. అందులో విజయ్ దళపతి ఫోటోను చూపిస్తూ పలు ప్రశ్నలు అడిగారు యాంకర్. దీంతో విజయ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తమిళ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరో విజయ్ గురించి అందరికీ తెలుసు. అతడి నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల మనసులు గెలిచాడు. అయితే, విజయ్ వ్యక్తిగతంగా ఎలా ఉంటాడో చాలా మంది ఆసక్తిగా తెలుసుకోవాలనుకుంటారు. ఈ నేపథ్యంలో హీరోయిన్ త్రిష విజయ్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. విజయ్ ఓ చాలా డిఫరెంట్ పర్సనాలిటీ. షూటింగ్ సమయంలో అతడు చాలా నిశ్శబ్దంగా, శాంతంగా ఉంటాడు. ఎలాంటి ఆర్భాటం లేకుండా తన పనిని చేసుకుంటూ వెళ్తాడు. అందుకే షూటింగ్ స్పాట్‌లో అందరు అతడిని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు," అంటూ త్రిష చెప్పుకొచ్చింది. తన సహనటుడిపై ఈ విధంగా స్పందించిన త్రిష, విజయ్ ఒక పర్ఫెక్షనిస్ట్. సినిమా కోసం ఎంత కష్టపడాలో అతడి నుంచి నేర్చుకోవచ్చు. ప్రతి సన్నివేశాన్ని ఎంతో నిశితంగా అర్థం చేసుకుని, అందులో లీనమైపోతాడు. అతడిని నేను ప్రతీసారి చూస్తే కొత్తగా అనిపిస్తాడు. అని పేర్కొంది. అతడి నుంచి నేను ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటాను. అతడి డెడికేషన్ చూసి మాకు కూడా ఇన్‌స్పిరేషన్ వస్తుంది," అని ఆమె పేర్కొంది. తమిళ చిత్రసీమలో విజయ్ పేరు చెప్పగానే అందరూ గుర్తు పెట్టుకునే విషయం అతడి వినయశీలత. ఎంత పెద్ద స్టార్ అయినా కూడా వినయంగా ఉంటాడని అంటారు. షూటింగ్ స్పాట్‌లోనూ, బయటా విజయ్ ఎప్పుడూ తక్కువగా మాట్లాడతాడు. కానీ పని విషయంలో మాత్రం అత్యంత శ్రద్ధ చూపిస్తాడు. తన పాత్రకు న్యాయం చేయడమే కాకుండా, సహనటీనటులకు సపోర్ట్ చేసే విధానంలోనూ అతడు ఎంతో ప్రొఫెషనల్‌గా ఉంటాడు. ఇకపోతే, విజయ్, త్రిష జంట గతంలో పలు హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. గిల్లీ చిత్రం ఈ జంటకు సూపర్ హిట్ అనిపించగా, ఆ సినిమా విజయ్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచింది. ఆ తర్వాత తిరుపాచి, ఆది, కురువి వంటి సినిమాల్లో కూడా ఇద్దరూ కలిసి నటించారు. ఒక్కో చిత్రంలో వారి కెమిస్ట్రీ అలరిస్తూ ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు పొందింది. ఇటీవల లియో సినిమాతో తిరిగి ఈ జంట కలిసి నటించగా, దానికీ మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం త్రిష వయసు 41 ఏళ్లు అయినా కూడా ఆమె అందం, అభినయం ఏమాత్రం తగ్గలేదు. ఇంకా చేతినిండా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. యువ హీరోయిన్లకు గట్టి పోటీగా నిలుస్తూ, ఆమెకే ప్రత్యేకంగా రాసిన పాత్రల్లో నటిస్తూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. వయస్సు కేవలం ఓ సంఖ్య మాత్రమే అన్నట్టుగా త్రిష ప్రూవ్ చేస్తోంది.

## మరో హనీమూన్ మర్డర్.. ఐస్‌క్రీం ఫ్రీజర్‌లో మృతదేహం!


>>4 మేఘాలయ హనీమూన్ మర్డర్ దేశ వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం మరువకముందే ఇదే ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. అగర్తలోని ఇంద్రానగర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడి మిస్టరీ కసును పోలీసులు రోజుల వ్యవధిలోనే ఛేదించారు. త్రిపుర రాజధాని అగర్తలకు 120 కి.మీ దూరంలో ఉన్న ధలై జిల్లాలోని గండచ్చెరాలోని ఒక దుకాణంలో ఐస్ క్రీం ఫ్రీజర్‌లో ఓ ట్రాలీ బ్యాగ్‌లో అదృశ్యమైన యువకుడి మృతదేహం లభ్యమైంది. నిందితులు డాక్టర్ దిబాకర్ సాహా (28), అతని తండ్రి దీపక్ (52), తల్లి దేబికా (40), నబానితా దాస్ (25), జోయ్‌దీప్ దాస్ (20), అనిమేష్ యాదవ్ (21)గా పోలీసులు గుర్తించారు. హత్యకు దారి తీసిన మూలకారణం అగర్తల స్మార్ట్ సిటీ మిషన్ ప్రాజెక్ట్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న అగర్తలకు చెందిన షరిఫుల్ ఇస్లాం (20) అనే యువకుడు జూన్ 8న అదృశ్యమయ్యాడు. దీంతో జూన్ 9న క్యాపిటల్ కాంప్లెక్స్ (ఎన్‌సిసి) పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదైంది. దిబాకర్ సాహా(28) అనే వైద్యుడు మరో మహిళ, షరిఫుల్ మధ్య నడిచిన ట్రయాంగిల్ లవ్‌స్టోరీ ఈ హత్యకు దారి తీసినట్లు పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) కిరణ్ కుమార్ తెలిపారు. షరిఫుల్ ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే ఆమెను సమీప బంధువైన దిబాకర్ సాహా కూడా ఆమెను ఇష్టపడుతున్నాడు. వీరిరువురి మధ్య నడచిన ఫోన్ సంభాషణలను పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో దిబాకర్ ప్రియురాలిని దక్కించుకోవడానికి షరిఫుల్ అడ్డు తొలగించాలని భావించాడు. ఇందుకోసం పక్కా స్కెచ్ వేశాడు. హత్య మృతదేహం దాచిన పద్ధతి ఇంద్రానగర్‌లోని జోయ్‌దీప్ ఇంట్లో కలుద్దామని షరిఫుల్‌కు ఫోన్ చేశాడు. ఇంటికి వచ్చిన అతడిని సాహా జోయ్‌దీప్, నబనిత, అనిమేష్ గొంతు కోసి హత్య చేశారు. తర్వాత అతడి చేతులు కట్టి, మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో ప్యాక్ చేసి దిబాకర్, అతని తల్లిదండ్రులు కలిసి గండచెర్రకు ఆ బ్యాగ్‌ను తీసుకెళ్లారు. అనంతరం ఆ సూట్‌కేస్‌ను అతని తండ్రి దుకాణంలోని ఐస్ క్రీం ఫ్రిజ్‌లో భద్రపరిచారు. ఈ కేసును పోలీసులు రోజుల వ్యవధిలోనే ఛేదించారు. దిబాకర్ తల్లిదండ్రులతో సహా ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో మరో మహిళ కూడా ఉంది. మంగళవారం రాత్రి ఆరుగురు నిందితులను అరెస్టు చేసి షిరిఫుల్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గురువారం కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ముగ్గురు మధ్య నడచిన ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు దారితీసినట్లు మొబైల్ సందేశాల ద్వారా పోలీసులు గుర్తించారు. సంఘటనపై విశ్లేషణ: సామాజిక పరిశీలన ప్రేమ వ్యవహారాలు, అసూయతో మానవులు కిరాతకంగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యులు కూడా హత్యలో భాగం కావడం, సంఘటనా తీవ్రతను మరింత పెంచుతోంది. ఐస్‌క్రీం ఫ్రీజర్‌లో మృతదేహం దాచిన తీరు దారుణమైన క్రిమినల్ మైండ్‌సెట్‌కు నిదర్శనం. ఈ సంఘటన త్రిపుర రాష్ట్రాన్ని మరియు దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ప్రేమ విషయంలో తట్టుకోలేని అసూయ, హత్య వరకు తీసుకెళ్లిన ఈ ఘటన, సామాజిక విలువలు, సంబంధాల విలువపై ఆలోచింపజేస్తోంది.

## ఘనంగా నటి అవికా గోర్ నిశ్చితార్థం




చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో ఎంతో మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించిన బాల నటిగా అవికా గోర్ గుర్తింపు పొందింది. ఆ తరువాత తెలుగులో ఉయ్యాల జంపాల, సినిమా చూపిస్త మామ వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, తాజాగా తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. బాలీవుడ్‌లో అడుగుపెట్టి, సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఈ అందాల తార, బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ తన ప్రియుడితో నిశ్చితార్థం జరుపుకుంది. తాజాగా అవికా గోర్ నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. ఈ సందర్భంగా తన ప్రియుడు మిలింద్ చంద్వానీ తో కలిసి ఉంగరాలు మార్చుకుంది. అనంతరం ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అతను నోరు తెరిచి అడగ్గానే ఆనందంతో ఏడ్చేశాను. సాకారమైనట్లు ఈ క్షణం కోసమే ఎదురుచూస్తున్నట్లుగా అవును అంటూ గట్టిగా అరిచాను. పూర్తిగా సినిమాల్లో మునిగిపోయిన నాకు ఇప్పుడు మైండ్‌లో మంచి బీజీఎమ్ వినిపిస్తోంది. స్లో మోషన్‌లో మా కల సాకారమైనట్లు కనిపిస్తోంది. అతనేమో ప్రశాంతగా ఉన్నాడు, తెలివిగా కనిపిస్తున్నాడు. అయినా మేమిద్దరం మేడ్ ఫర్ ఈచ్ అదర్. జంటగా బాగా ఫిట్టయ్యాం. ఎప్పుడైతే అతడు నన్ను పెళ్లి చేసుకుంటావా? అని అడిగాడో అప్పుడు నాలో ఉన్న హీరోయిన్ నన్ను పూర్తిగా ఆవహించింది. గాల్లో తేలిపోయా, కళ్లనిండా నీళ్లు, మెదడు ఆలోచించడమే మానేసినట్లు, ఇలా రకరకాలుగా అనిపించింది. నిజమైన ప్రేమంటే ఇదే నేమో, ప్రేమలో అన్నీ పర్ఫెక్ట్‌గా ఉండకపోవచ్చు. కానీ అందులో ఉన్న మ్యాజిక్కే వేరు అని తెలిపింది. శుభాకాంక్షలు అవికాగోర్ మిలింద్ చంద్వానీ ఎంగేజ్ మెంట్ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. వీటిని చూసిన సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కాబోయే దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా ముంబైలో పుట్టిన అవికా గోర్ పదేళ్ల వయసులోనే కెమెరా ముందుకు వచ్చింది. బాలికా వధు (తెలుగులో చిన్నారి పెళ్లికూతురు) సీరియల్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్ గానూ ఎంట్రీ ఇచ్చింది. లక్ష్మీ రావే మా ఇంటికి, సినిమా చూపిస్త మావా, ఎక్కడికి పోతావు చిన్నవాడా, బ్రో, షణ్ముఖ తదితర సినిమాలతో తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది.

## మళ్లీ లక్ష మార్క్ దాటిన పసిడి ధర



బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగి రూ.1,00,210 (10 గ్రాముల) స్థాయిని తాకాయి. పలు అంతర్జాతీయ మరియు జియోపాలిటికల్ పరిణామాల నేపథ్యంలో ఈ పెరుగుదల నమోదైంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, డాలర్ క్షీణత వంటి కారణాలతో అంతర్జాతీయంగా పసిడి ధరల కు మళ్లీ రెక్కలొచ్చాయి. దీన్ని అనుసరించి దేశీయ విపణిలో పుత్తడి ధర మళ్లీ రూ.లక్ష మార్క్ దాటింది. హైదరాబాద్ మార్కెట్లో గురువారం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,00,210గా ఉంది. అటు కిలో వెండి ధర రూ.1,08,700 చేరుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ గురువారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో 10 గ్రాముల పుత్తడి ధర రూ.97,650గా ఉంది. క్రితం సెషన్ ముగింపుతో (రూ.96,704) పోలిస్తే ధర 0.97శాతం పెరగడం గమనార్హం. అటు అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 0.6 శాతం పెరిగి 3,372.46 డాలర్లుగా ఉంది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్‌లోనూ పసిడి ధర 1.5శాతం మేర పెరిగింది. అమెరికా డాలర్ విలువ రెండు నెలల కనిష్ట స్థాయికి పడిపోయింది. దీని ప్రభావంతో విదేశీ మదుపర్లు బులియన్ మార్కెట్‌పై దృష్టి పెడుతున్నారు. డాలర్ బలహీనతతో బంగారం విదేశీ మార్కెట్లో తక్కువ ధరకే లభిస్తోంది, డిమాండ్ పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్:అమెరికా డాలర్ విలువ క్రమంగా బలహీనపడుతోంది. రెండు నెలల కనిష్ఠానికి పడిపోయింది. దీంతో విదేశీ కొనుగోలుదారులు బులియన్ మార్కెట్‌పై దృష్టిపెట్టారు. అటు మధ్యప్రాచ్యంలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో బంగారంలో పెట్టుబడులు పెట్టడం శ్రేయస్కరమని భావిస్తున్నారు. అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, అమెరికాచైనా వాణిజ్య ఒప్పందం వంటి కారణాలతో పుత్తడికి డిమాండ్ పెరిగింది. ఇక, కేంద్ర బ్యాంకులు కూడా పసిడిని కీలకమైన రిజర్వ్ ఆస్తిగా భావిస్తూ కొనుగోళ్లు పెంచుతున్నాయి. దీంతో బంగారం ధర పరుగులు పెడుతోంది అని ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్షా కాంబోజ్ వెల్లడించారు. వినియోగదారులపై ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారాన్ని తమ రిజర్వ్‌లో భాగంగా కొనుగొంటున్నాయి. ఇది బంగారం ధరకు అదనపు మద్దతు ఇస్తోంది. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధర ఇలా పెరగడం చిన్న వినియోగదారులకు భారంగా మారుతోంది. చాలా మంది బంగారం కొనుగోలు మానుకోవడమో లేక ఆలస్యం చేయడమో చేస్తున్నారు. బంగారం ధర మళ్లీ లక్ష మార్క్ దాటిన నేపథ్యంలో, వినియోగదారులు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, కేంద్ర బ్యాంకుల వ్యూహాలు బంగారం ధరలపై గణనీయ ప్రభావాన్ని చూపుతున్నాయి. కొనుగోలు చేయాలా? వేచి చూడాలా? అనే ప్రశ్నకు సమాధానం మార్కెట్ స్థిరత ఆధారంగా నిర్ణయించుకోవడం ఉత్తమం.

## డ్రోన్లను కూల్చే ఉక్రెయిన్ పౌరులకి నెల జీతం



ఉక్రెయిన్ పై రష్యా జరిపిస్తున్న ఆగ్రహ దాడుల్లో డ్రోన్ల వినియోగం విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఉక్రెయిన్ ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో సైనికులపై ఉన్న ఒత్తిడిని తగ్గించేందుకు, ఇప్పుడు పౌరుల సహకారాన్ని తీసుకోనుంది. ప్రత్యేక శిక్షణతో పౌరులు రంగంలోకి ఈ కొత్త పథకం కింద ప్రత్యేక శిక్షణ పొందిన వాలంటీర్లు, పారామిలిటరీ సభ్యులు డ్రోన్ అడ్డుకోవడంలో పాల్గొంటారు. శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఆధునిక ఆయుధాలతో డ్రోన్ ఎదుర్కొనాలి ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. స్థానిక బడ్జెట్ నుంచే నిధులు ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ల నుంచి కేటాయించనున్నారు. దేశంలో మార్షల్ లా అమల్లో ఉన్నంతకాలం, అంటే దాదాపు రెండేళ్లపాటు ఈ పథకం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. సైన్యంపై భారంతగ్గించడంతోపాటు, రష్యా డ్రోన్ల ముప్పును మరింత సమర్థంగా ఎదుర్కోవచ్చని ఉక్రెయిన్ ప్రభుత్వం భావిస్తోంది.